విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

మంగళవారం 02 సెప్టెంబరు 2025 8 పేజీలు

ఉల్లి రైతులను ఆదుకోవాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: ఉల్లి రైతులను ఆదుకోవడానికి హెూల్ సేల్ వ్యాపారస్తులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగ రాణి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తాడేపల్లిగూడెం ఉల్లి మార్కెట్‌ను ఆకస్మికంగా సందర్శించారు.ఉల్లి నాణ్య తను స్వయంగా పరిశీలించి వ్యాపారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులను మానవతా దృక్పథంతో నష్టకాలంలో ఆదుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత మంచి ధరకు రైతుల నుంచి ఉల్లిపాయలు కొనుగోలు చేయా లని, రైతులను ఆదుకోవాల్సిన కనీస బాధ్యత వ్యాపారు లపై ఉందని అన్నారు. కర్నూలు, నంద్యాల ఉల్లిపాయలు అకాల వర్షాలు కారణంగా కొంత దెబ్బతిన్నా యని, స్థానిక హెూల్ సేల్ వ్యాపారులు గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాల న్నారు.స్థానిక ప్రజలు సోలాపూర్, మహా రాష్ట్ర ఉల్లిపాయలను ఎక్కువగా వాడటం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులు దృష్ట్యా వీటిని కూడా వినియోగించా లని,ప్రైవేటు కళాశాలల, పాఠశాలల హాస్టల్స్ వంటకాలలో విని యోగించేలా చూడాలన్నారు.జిల్లా యంత్రాం గం తరపున అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని,వసతి గృహాల్లో, ప్రభుత్వ పాఠశాలలో వినియోగించేందుకు సంబం ధిత అధికారులకు సూచించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉల్లి పంట కారణంగా ఇబ్బంది పడుతున్న రైతులకు మనమందరం అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, మార్కెటింగ్ ఏడి సునీల్ కుమార్, తహశీ ల్దార్ ఎం.సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు, ఉల్లి మార్కెట్ హెూల్ సేల్ వ్యాపారస్తులు, తదితరులు ఉన్నారు.

పింఛన్ల సొమ్ముతో పరారీ

- వెటర్నరీ అసిస్టెంట్ నిర్వాకం
- గతంలో పలు అవకతవకలకు పాల్పడ్డ జుత్తుక గణేష్
- ఆందోళనలో లబ్ధిదారులు
- సస్పెండ్ చేసిన కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - రాజానగరం/రంగంపేట : ఒకటో తేదీ వస్తుంది, ప్రభుత్వం పెన్షన్ సొమ్ములు ఇస్తుందని గంపెడు ఆశతో ఎదురు చూస్తున్న చంద్రేడు, రాయవరం గ్రామ లబ్ధిదారుల ఆశలను సచివాలయ ఉద్యోగి జుత్తుక గణేష్ అడియాశలు చేశాడు.ప్రభుత్వం లబ్ధిదారులకు ఇచ్చే ఎన్టీఆర్ పింఛను సొమ్ములతో పరారీలో ఉన్నాడు.దీనిపై రంగంపేట పోలీసు స్టేషన్లో సదరు సచివాలయ ఉద్యోగి(వెటర్నరీ అసిస్టెంట్) జుత్తుక గణేష్ పై సోమవారం క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి రంగంపేట పోలీ సులు తెలిపిన వివరాలు ప్రకారం తూర్పు గోదావరి జిల్లా రంగంపేట మండల పరిధిలోని చంద్రేడు గ్రామ సచివాలయానికి సంబంధించిన యన్టీఆర్ భరోసా పింఛనుల పంపిణీ నిమిత్తం ప్రభుత్వం విడుదల చేసిన రూ. 14,03,000 సంబంధిత అధికారులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,రంగంపేట ఆర్‌సీబీ బ్రాంచ్‌లో పెన్షన్ ఖాతాలో జమ చేశారన్నారు.అనంతరం సంక్షేమ, విద్యా ▶మిగతా 2లో..

మా పల్లెకు బస్సొచ్చిందోచ్

మద్దూరు గ్రామస్తుల హర్షాతిరేకాలు

విశాలాంధ్ర బ్యూరో - తూర్పుగోదావరి : విశాలాంధ్ర దినపత్రికలో సోమవారం ప్రచురితమైన 'పల్లె వెలుగేదీ' కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. ఆర్టీసీ డిపో సిబ్బంది మద్దూరు గ్రామానికి బస్సును తీసుకువచ్చి రోడ్ టెస్ట్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా రోడ్ టెస్ట్ అనే బోర్డుతో మద్దూరు గ్రామంలో బస్సు రావడం గ్రామంలో ఆనందం తాండవించింది. ముఖ్యంగా మహిళలు మాకు ఆమడ దూరం అనుకున్న స్త్రీ శక్తి పథకం కు అవకాశం కల్పించడం పట్ల ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్, ఆర్టీసీకి ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీ బస్సు ఊళ్లోకి రావడం చూసి గ్రామ ప్రజలు ఇంటినుంచి బయటకు వచ్చి వింతగా చూస్తూ ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ ఫోటోలు, సెల్ఫీలు తీసుకుని మా ఊరికి బస్సు వచ్చిందోచ్ అంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు కూడా చేశారు. గ్రామానికి వచ్చిన ఆర్టీసీ సిబ్బంది ఏ ఏ సమయంలో బస్సులు రావాలి అని గ్రామ ప్రజలను అడిగారు. దానికి గ్రామస్తులు వారి అభిప్రాయాలను ఆర్టీసీ సిబ్బందికి తెలియపరిచారు. మాకు రోడ్డు సౌకర్యం కూడా మెరుగుపడేలా చేస్తే ప్రభుత్వానికి మరోమారు కృతజ్ఞతలు తెలియజేసుకుంటామన్నారు. గత నెలలో ▶మిగతా 2లో..

విశాలాంధ్ర ఎఫెక్ట్

జలదిగ్బంధంలోనే గ్రామాలు

- తగ్గని ఆందోళన
- గోదావరిలో మొదటి ప్రమాద హెచ్చరిక అమలు

విశాలాంధ్ర - వేలేరుపాడు/కడియం : వరుసగా నాలుగు రోజుల నుండి పెరుగుతున్న గోదావరి వరద సోమవారం సాయంత్రానికి కొద్దిగా తగ్గుముఖం పట్టింది. భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక నుండి ఒక అడుగు తగ్గింది. దీంతో మండలంలో గోదావరి పెరుగుదల నిలకడగా ఉంది. మండల ప్రధాన కేంద్రం నుండి ఓవైపు రుద్రంకోట, రేపాకగొమ్ము , తాట్కూర్ గొమ్ము వెళ్లే రహదారులు, మరోవైపు కోయిదా, కట్కూరు పంచాయతీలోని గ్రామాలకు వెళ్లే ప్రధాన దారులు ముంపులోనే ఉన్నాయి. దీంతో సుమారు 20 గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేవు. పలుమార్లు వచ్చి తగ్గిన వరద మళ్లీ ఇప్పుడు అదే స్థాయిలో ఉన్న వరద స్థానికుల్లో ఆందోళన కలిగిస్తుంది.

చర్చనీయంగా మారిన తగ్గుదల : గత సుమారు 10 ఏళ్ల క్రితం గోదావరి వరద తగ్గుతుందని సాయంత్రానికి తెలిస్తే తెల్లారి లేచి చూసేసరికి కనుచూపుమేరలో ఎక్కడ వరద ఉండకుండా నదిలో కలిసిపోయేది. రోజుల తరబడి పెరిగిన వరద సైతం గంటల్లోనే తగ్గేది. అంత వేగంగా తగ్గే గోదావరి వరద కొన్ని ఏళ్లుగా రోజుల తరబడి రహదారులను ముంపునకు గురి చేయటం, పంట భూములను ముంచెత్తటం, గ్రామాలను జలదిగ్బంధంలో ఉంచటం స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో గోదావరి తగ్గుముఖం పట్టినా ముంపు గ్రామాల్లోని ప్రజలలో ఆందోళన మాత్రం తగ్గటం లేదు. ఇప్పటికైనా గోదావరి శాంతించాలని కోరుకుంటున్నారు. భద్రాచలం వద్ద పెరుగుదల లెక్కల ప్రకారం స్థానికులు స్థానికంగా ముంపు ప్రభావాన్ని అంచనా వేస్తారు. 43 అడుగులకు మొదటి, 48 అడుగులకు ▶మిగతా 2లో..

పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలి

-కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి వీరపాండ్యన్

విశాలాంధ్ర - పెదపూడి : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సామాజిక భద్రతే ధ్యేయంగా ఎన్టీఆర్ భరోసా కింద అందిస్తున్న సహకారాన్ని సద్విని చేసుకోవాలని కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి. వీరపాండ్యన్ పేర్కొన్నారు. సోమవారం పెదపూడి మండలం రామేశ్వరం గ్రామంలో పేదలకు సేవ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి. వీరపాండియన్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీఆర్డీఏ పీడీ ▶మిగతా 2లో..

తరలించబోయారు... తడబడ్డారు

వివరాలు 4 లో ...

సీపీఐ సీనియర్ నాయకులు పూడి సుబ్బారావు మృతి

వివరాలు 8 లో ...

విద్యార్థులకు అస్వస్థత బాధితులంతా ఒకే తరగతి

వివరాలు 8 లో ...

సీఎం చంద్రబాబుకు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు: చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి సరిగ్గా 30 ఏళ్ళు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా ఆయనకు హృదయ పూర్వక అభినందనలు తెలుపుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నో విమర్శలు, సందేహాల మధ్య ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఒకపక్క పార్టీని,మరో పక్క ప్రభుత్వాన్ని చాకచక్యంగా నడుపుతూ తెలుగుదేశం పార్టీని మూడు సార్లు ఒంటి చేత్తో గెలిపించటం ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనం అన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ మన రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలపాలని కోరుకుంటున్నానని శుభాకాంక్షలు తెలియచేసారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

విశాలాంధ్ర - గణపవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, మంగళవారం గణపవరం గ్రామంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి వర్తక సంఘ భవనంలో గణపవరం మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం జనసేన మండల పార్టీ ఆధ్వర్యంలో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారం భించారు. ఈ రక్తదాన శిబిరంలో పవన్ కళ్యాణ్ అభిమానులు రక్తదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే పార్టీ నేతలతో కలిసి కేక్ కటింగ్ చేసి, పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోర అలంకారం, తోట శ్రీను, గంటా అన్నవరం వునమట్ల సునీత, సెల్ పాయింట్ ప్రసాద్, గనిరాజు, వీరంకి శ్రీను, తోట పవన్, చామకూరి బాలు, తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-చింతలపూడి: పదవ తరగతి విద్యార్థినిలు కష్టపడి చదివి అధిక మార్కులు సాధించాలని అదే పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ టీచర్ కంభం సుజాత అన్నారు. చింతలపూడి పట్టణంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సైన్స్ టీచర్ గా పని చేస్తున్న కంభం సుజాత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థినిలకు పాఠశాల ఉత్తీర్ణత శాతం పెరగాలనే సదుద్దేశంతో తాను స్వయంగా తయారు చేసిన స్టడీ మెటీరియల్ సోమవారం విద్యార్థినిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు చక్రధరరావు, సహ ఉపాధ్యాయిని కె.జ్యోతి పాల్గొన్నారు.

బస్సొచ్చిందోచ్ (1వ పేజీ తరువాయి)

కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్ మీకోసం లో గ్రామస్తులు అందరూ సంతకాలు చేసి కలెక్టర్‌కు అర్జీ పెట్టుకున్నామని నెల రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పారని చెప్పారు. వాట్సాప్ నెంబర్ కు కూడా అర్జీలు పెట్టుకున్నామన్నారు.

గ్రామానికి రోడ్డు కూడా అతి త్వరలో ఏర్పాటు చేస్తారన్న నమ్మకం కలిగిందన్నారు. స్కూల్ కి వెళ్లే పిల్లల కష్టాలు ఇక తొలగిపోతాయని, సంక్రాంతికి వచ్చే చుట్టాలు కొత్త రోడ్డును చూసి ఆనందిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

నియోజకవర్గంలో 750 కొత్త పింఛన్లు

విశాలాంధ్ర-జీలుగుమిలి : పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధిక సంఖ్యలో అర్హులైన వారికి పింఛన్లు అందేలా కృషి చేసిందని అన్నారు. పేదల ముఖాల్లో చిరునవ్వులు మాకు ఎప్పుడు ఆనందం ఇస్తుందని అన్నారు. నియోజకవర్గం లో 750 పింఛన్లు మంజూరు అయ్యాయని, దీంతో మొత్తం 43 ,999 మంది లబ్ధిదారులు ప్రతినెల పింఛన్ల పొందుతున్నారని అన్నారు. పింఛన్ల సంఖ్య పెరగడంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బాలరాజుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

(1వ పేజీ తరువాయి)

జి. శ్రీనివాసరావు ఇతర అధికారులతో కలిసి పంపిణీ చేశారు. తొలుత వెలగపాటి రామలక్ష్మికి వితంతు పింఛను, శికోటి రాజేష్‌కు విభిన్న ప్రతిభావంతుల పింఛను, కొల్లా బత్తుల కుమారికు వితంతు ఫించను, కొల్లా బత్తుల మణి బాబుకు విభిన్న ప్రతిభావంతుల పింఛను కింద ఆర్థిక సహాయాన్ని ప్రత్యేక అధికారి వీరపాండియన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ బృహత్తర కార్యక్రమం సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పింఛనలు పంపిణీకి సంబంధించి జిల్లాలో 2,72,497 మందికి రూ.117.66కోట్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. పెదపూడి మండలం రామేశ్వరం గ్రామంలో 819 మంది పింఛను దారులకు రూ.34,11,000 వేలు సచివాలయం సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, డీఎంహెచ్ఓ డాక్టర్ జె నరసింహనాయక్, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, తహసీల్దార్ పీవీ సీతాపతిరావు, రామేశ్వరం సెక్రెటరీ ప్రసన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దిగ్బంధంలోనే గ్రామాలు

(1వ పేజీ తరువాయి)

రెండవ, 53 అడుగులకు మూడో ప్రమాద హెచ్చరికలు భద్రాచలం వద్ద జారీ చేస్తారు.

గోదావరిలో మొదటి ప్రమాద హెచ్చరిక అమలు

పది రోజుల క్రితం రెండో ప్రమాద హెచ్చరిక వరకూ వెళ్లిన గోదావరి వరద స్థాయి ఎగువ ప్రాంతంలో వర్షాలు తగ్గడం వలన శాంతించినా, తాజాగా మరలా పెరగడం మొదలు పెట్టింది. ఆగస్టు 30 రాత్రి 8.35 గంటలకు ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసి సముద్రంలోకి 10, 01,410 క్యూసెక్కులు విడిచిపెట్టారు. ఈ నేపథ్యంలో తాజా పరిస్థితిపై జలవనరుల శాఖ ఎస్ఇ కూరెళ్ల గోపీనాథ్ పలు విషయాలు వెల్లడించారు. సెప్టెంబరు 6 వరకు ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగే అవకాశం ఉందన్నారు. ఆయా రోజుల్లో సముద్రంలోకి 12 లక్షల నుంచి 12. 75 లక్షల క్యూసెక్కుల వరదనీటిని విడిచిపెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో నదీతీర ప్రాంతాల్లో ఉన్న వారికి చరవాణిల ద్వారా గంట గంటకూ సమాచారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బలహీన ఏటిగట్ల వద్ద ముందస్తుగా రక్షణ ఏర్పాట్లు చేశామన్నారు. సెప్టెంబరులో కూడా ఉధృత వరదలు వచ్చిన సందర్భాలు ఉన్నాయని, అక్టోబరు చివరి వరకు ఈ సీజన్ కొనసాగు తుందని చెప్పారు. శాఖాపరంగా విధుల్లో ఉండేవిధంగా అధికారులకు, సిబ్బందికి కార్యాచరణ చేశామన్నారు. మరపడవల్లో రేవులు దాటే సమయంలో ప్రజలు తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించాలని, నిర్ణీత వేళల్లోనే రేవులు దాటాలని తెలిపారు.

పరారీ (1వ పేజీ తరువాయి)

సహాయకులు కలిసి ఆగస్టు 30వ తేదీన ఆ మొత్తాన్ని డ్రా చేసి, పెన్షన్ పంపిణీకి బాధ్యులైన అధికారులకు అందజేయవలసి ఉండగా, అందులో రూ.2,13,500 లను (అక్షరాల రెండు లక్షల పదమూడు వేల ఐదు వందలు) వెటర్నరీ అసిస్టెంట్ జుత్తుక గణేష్‌కి అప్పగించి, అతని వద్ద నుండి తగు రశీదు తీసుకున్నా రన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం జరగవల్సిన పెన్షన్లు పంపిణీ లబ్దిదారులకు జమ కాకపోవడంతో లబ్దిదారులు అనేక ఇబ్బందులు చవిచూశారు. దీనిపై పలువురు అధికారులకు సమాచారం ఇవ్వడంతో జుత్తుగ గణేష్ కి ఎవరు ఫోన్ చేసినా అతని సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో అధికారులు అవాక్కయ్యారు.దీంతో రంగంపేట ఎంపీడీవో వి.వి.సాయిబాబా, వివిధ శాఖల అధికారులు,సంక్షేమ సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు కలిసి వెటర్నరీ అసిస్టెంట్ జుత్తుక గణేష్ పై ఆరా తీశారు. గతంలో పెదపూడి మండలంలో పని చేసినప్పుడు సైతం గణేష్ పై ఇటువంటి పలు అవకతవకలకు పాల్పడినట్లు సమాచారం వచ్చిందన్నారు.దీంతో వెంటనే రంగంపేట పోలీసు స్టేషన్లో సెక్రటరీ బోనగిరి వెంకన్నబాబు ఫిర్యాదు చేశారు. ఎన్టీఆర్ పింఛన్లు సొమ్ముతో పరారీలో ఉన్న గణేష్ పై స్థానిక స్టేషన్ ఎస్ఐ శివ ప్రసాద్ క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

పింఛన్లు పునః ప్రారంభం

చంద్రేడు గ్రామంలో ఎన్టీఆర్ పింఛన్లు సొమ్ముతో సచివాలయ ఉద్యోగి పరారీ కావడంతో లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న ఎంపీడీవో వి.వి.సాయిబాబా అప్పటికప్పుడు మరో పిడివో ను నియమించి పింఛన్లు యథావిధిగా పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టారు.

గణేష్ పై చర్యలు

తూర్పు గోదావరి జిల్లా చంద్రేడు, రాయవరం గ్రామంలో లబ్దిదారులకు అందించే ఎన్టిఆర్ పింఛన్లు పంపిణీ లో అవకతవకలకు పాల్పడ్డ వెటర్నరీ అసిస్టెంట్ జుత్తుక గణేష్ పై తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి సస్పెండ్ చేసినట్లు అధికారులు నోటీసులు జారీ చేశారు.

ఘనంగా జాతీయ బస్ డ్రైవర్స్ దినోత్సవం

విశాలాంధ్ర -భీమవరం: రవాణా రంగంలో పనిచేస్తున్న ప్రయివేటు బస్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ కు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు విజ్ఞప్తి చేశారు. సోమవారం తిరుమల కళాశాల వద్ద జనతా బస్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ బస్ డ్రైవర్స్ దినోత్సవం నిర్వహించి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చెల్లబోయిన మాట్లాడుతూ బస్ డ్రైవర్లకు రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇళ్లస్థలాలిచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఇఎస్ఐ, అమలు చేయాలని, ప్రయివేటు బస్సు డ్రైవర్లకు అన్ని సంక్షేమ పథకాలు ఇవ్వాలని చెల్లబోయిన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కాతాని వెంకటేశ్వరరావు, దూది పోండు, బేతన సుబ్బారావు, వెంకటేశ్వరరావు, సురేష్, సంగీతం మంగన్న, కొప్పినీడి మురళి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : అర్హులైన పింఛనుదారులందరికీ ప్రతినెలా ఒకటో తేదీన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పింఛన్లు అందజేస్తున్నట్లు టిడిపి ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు. స్థానిక తారక రామా నగర్ లో అర్హులైన వికలాంగులకు ఆమె చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది దుష్ప్రచారాలు చేస్తూ, పింఛన్లు తొలగించారని ప్రచారం నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ, పేద ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దుర్గారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

8వవార్డులో : ప్రతి నెల ఒకటవ తేదీ వచ్చేసరికి పింఛనుదారుల కళ్లల్లో ఆనందం వెదజల్లుతుందని టిడిపి పట్టణ, తెలుగు మహిళా అధ్యక్షురాలు దొడ్డపనేని దుర్గాదేవి పేర్కొన్నారు. స్థానిక ఎనిమిదో వార్డులో కాశీ కనకదుర్గమ్మ అనే మహిళకు భర్త చనిపోయినప్పటికీ పింఛను రాకపోవడంతో, టిడిపి పట్టణ అధ్యక్షుడు జేష్ఠ రామకృష్ణారావు కు విన్నవించుకోగా, వితంతువు పెన్షన్ కు ఆమె అర్హులే అని అధికారులకు తెలియజేయగా అధికారులు దర్యాప్తు చేపట్టి ఆమెకు నూతన పింఛను మంజూరు చేశారు. పెన్షన్ తీసుకునే ప్రతి ఒక్కరి కళ్లల్లో కూటమి ప్రభుత్వ పరిపాలనపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొత్త రమ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

10న మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 10వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు సర్వసభ్య సమావేశం ఎంపీపీ గంజిమల రామారావు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖల అధికారులందరూ ఆయా ప్రగతి నివేదికలతో తప్పక హాజరు కావాలని అన్నారు.

పీజీఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలి

కలెక్టరు చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.

సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ చదలవాడ నాగరాణితో, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి 210 అర్జీలు అందాయి. సమావేశంలో వయోవృద్ధుల ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - కలిదిండి: కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండలంలోని గోపాలపురం గ్రామంలో రూ 7.20 లక్షలతో 100 మీటర్లు, వెంకటాపురం గ్రామంలో రూ.44.48 లక్షలతో 486 మీటర్లు, పడమట పాలెం గ్రామంలో రూ.4.30 లక్షలతో 60 మీటర్లు, ఎస్ఆర్పి అగ్రహారం రూ. 35.18 లక్షలతో 491 మీటర్లు, సానా రుద్రవరం గ్రామంలో రూ.29 లక్షలతో 410 మీటర్లు నరేగా నిధులతో నిర్మించిన సిసి రోడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో నియోజకవర్గంలోని గ్రామాలు కళకళలాడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పోకల జోగిరాజు, మాజీ ఏఎంసి చైర్మన్ వల్లభనేని శ్రీనివాస చౌదరి, బీజేపీ మండల అధ్యక్షుడు అంకాల దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పెన్షన్లు

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలంలో అర్హులందరికీ పెన్షన్లు మంజూరయ్యా యని ఎంపీడీవో వాణి తెలిపారు.

మండలంలో 7,953 మందికి పెన్షన్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. వీరిలో103 మంది వికలాంగులు ఉన్నారని ఎవరికి పెన్షన్లు ఆపలేదని తెలిపారు. అర్హులందరికి పెన్షన్లు వచ్చాయని, పెన్షన్లు రద్దు చేశారని ప్రచారం అవాస్తమని ఎంపీడీవో పేర్కొన్నారు.అసత్య ప్రచారాలను నమ్మెద్దని తెలిపారు.

పూడి సుబ్బారావు మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటు

విశాలాంధ్ర -భీమవరం: తాడేపల్లిగూడెంకు చెందిన సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ పూడి సుబ్బారావు మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని సీపీఐ జిల్లా కార్యవర్గ వర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్ అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి, ప్రజా ఉద్యమాల నిర్మాణానికి ఎందరో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇప్పించడంలోనూ ఆ ప్రాంతంలో మంచినీళ్ల విద్యుత్ స్కూల్ ఏర్పాటు చేయించడంలో ఆయన కీలకపాత్ర పోషించారని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

భవన నిర్మాణ కార్మికుల పోస్ట్‌కార్డు ఉద్యమం

విశాలాంధ్ర - చింతలపూడి: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) చింతల పూడి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మార్కెట్ యార్డులో ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఏలూరు జిల్లా సమితి కార్యదర్శి చేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న 42 వేల క్లైమ్‌లను పరిష్కరించాలని, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టామని తెలిపారు. దీనిలో భాగంగా చింతల పూడిలో భవన నిర్మాణ కార్మికుల చేత పోస్ట్ కార్డు ఉద్యమం ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ

కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తుర్లపాటి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాదిమంది సభ్యత్వంతో కూడిన సంక్షేమ బోర్డును పరిరక్షిస్తామని, ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పటికి 14 మాసాలు కావస్తున్నా సంక్షేమ బోర్డుపై కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. తక్షణం సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి భవన నిర్మాణ కార్మికులు జూపూడి వసంత, కొలికిపాము శ్రీను, చుండ్రు కృష్ణ, బజార్ కృష్ణ వెంకటరమణ, మాదాసు రాజారావు, కొమ్మన గోపి తదితరులు పాల్గొన్నారు.

పోస్టుకార్డుల ఉద్యమంలో భాగస్వాములైన పెయింటర్లు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డులో పెండింగులో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జరుగుతున్న పోస్టుకార్డు ఉద్యమంలో తాడేపల్లిగూడెం పెయింటర్లు భాగస్వాములయ్యారు. ప్రతి నెలా ఒకటో తేదీన పెయింటర్లు నిర్వహించే నెలవారీ సమావేశాలు సోమ వారం జరిగాయి. భవననిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ జరుగుతున్న ఉద్యమంలో తాము కూడా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పెయింటర్లు నిర్ణయించుకున్నారు. భవన నిర్మాణ కార్మికసంఘం (ఏఐటియుసి) జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ ఆయా సమావేశాల్లో మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డును పనిచేయించుకోవడానికి పోరాడాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని అన్నారు. వివిధ రకాల నిర్మాణాల సందర్భంగా అయ్యే వ్యయం నుండి ఒకశాతం సెస్సును వసూలు చేసి వెల్ఫేర్ బోర్డుకు జమ చేస్తున్నారని, ఆ సొమ్మును కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సి ఉందని ఆదినారాయణ వివరించారు. ఐదేళ్లుగా పెండింగులో ఉన్న 46 వేల క్లెయిమ్ లను వెంటనే పరిష్కరించాలని, వెల్ఫేర్ బోర్డులో నూతన సభ్యులను నమోదు చేసి కార్డులు ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డును పటిష్టంగా పనిచేయించడానికి వీలుగా ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయాలని కోరుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం జరుగుతోందని ఆదినారాయణ తెలిపారు. యాగర్లపల్లి అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద జరిగిన తాడేపల్లిగూడెం పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు నానిపల్లి రాంబాబు, బెవర నారాయణ, బసవ సామేలు, గాయత్రి దేవి గుడి కళ్యాణ మండపంలో జరిగిన అరుణోదయ పెయింటర్స్ అసోసియేషన్ సమావేశంలో పట్టణ గౌరవాధ్యక్షులు ఆకుల రాంబాబు, అధ్యక్షులు యలమర్తి రాజు, ఉపాధ్యక్షులు షేక్ రెహమాన్, కార్యదర్శి తాళ్ళ రవికుమార్, సంయుక్త కార్యదర్శి ఆరేటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుని విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర -భీమవరం: బైపాస్ రోడ్ వై జంక్షన్ రోడ్‌లో బుద్ధుని విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కోన జోసెఫ్ కోరారు. సోమవారం ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు ఈది రవికుమార్ ఆధ్వర్యంలో తహసీల్దార్ రావి రాంబాబుకు నాయకులు వినతిపత్రాన్ని అందించారు. వర్తమాన సమాజానికి గౌతమ బుద్ధుని బోధనలు ఎంతో అవసరమని, అటువంటి మహనీయుని విగ్రహాన్ని భీమవరం ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నామని అన్నారు. జిల్లా అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ బైపాస్ రోడ్డులో బుద్ధుని విగ్రహాన్ని

నెలకొల్పడానికి అనుమతులు ఇవ్వాలని, అనుమతులు ఇస్తే త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి గాతల సందీప్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కమలాకర్, ఆధార్ రాజు, కొండేటి లాజరు, అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బుంగ ఆదామ్, శివశంకర్, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

వేలల్లో వచ్చిన కరెంట్ బిల్లులపై తనిఖీలు చేస్తున్నాం : ఏడీఏ వెల్లడి

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-లింగపాలెం: వేలల్లో కరెంట్ బిల్లు వచ్చిన సంఘటనను విశాలాంధ్ర వెలుగులోకి తేవడంతో విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు.కొత్తపల్లిలో ఒంటరి మహిళ డి. చిట్టెమ్మకు రూ 57,096లు కరెంట్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు 2020 జులైలో వచ్చిందని అప్పట్లో తాము ఈ ప్రాంతంలో విధుల్లో లేమని ఏడిఏ గోపాలకృష్ణ, లింగపాలెం ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఎక్కువ బిల్లులు వచ్చిన మీటర్ల విషయపై తనిఖీలు నిర్వహిస్తున్నామని ఏడీఏ తెలిపారు. వినియోగం ఎక్కువగా ఉన్న వాటికి వచ్చిన బిల్లు సరైనదైతే బిల్లు చెల్లించాల్సిందేనని నోటీసులు ఇస్తున్నామని ఈయన తెలిపారు. సాంకేతిక లోపం వల్ల ఎక్కువ బిల్లులు వస్తే తగు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.చిట్టెమ్మ విషయానికి సంబంధించి వినియోగం తక్కువగా ఉందని బిల్లు అధికంగా వచ్చినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు సమర్పించకపోవడం వల్ల బిల్లు కంటి న్యూగా వస్తుందని దీన్నే సరిచేసే చర్యలు చేపట్టామని తెలిపారు.ఎక్కువ మొత్తంలో వచ్చిన బిల్లు కాకుండా వినియోగాన్ని బట్టి బిల్లు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.దీనికి సంబంధించి బాధితురాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

సమస్యగా మారిన యూరియా

విశాలాంధ్ర-లింగపాలెం: అవసరానికి మించి వినియోగించడం, మరో సీజన్‌కు నిలువ చేసుకోవటం, నిల్వ చేసుకొని అధిక ధరకు విక్రయించ డానికి అలవాటు పడటంతో యూరియాకు డిమాండు అధికమైంది. యూరియా అవసరం సమస్యగా మారింది. కలుపు నివారణకు,గ్రాసం పెరగటానికి యూరియానే వినియోగిస్తు న్నారు. నానో ఎరువులు వినియోగించడం

వల్ల ప్రయోజనం ఉందని అధికారులు రైతులకు సూచిస్తున్నా వీరి సూచనలను ఏమాత్రం పాటించకపోవడంవల్ల యూరియాకు డిమాండ్ పెరిగింది. ఏ ప్రాంతంలో ఉన్నవారు ఆప్రాంతంలోనే యూరియాను కొనుగోలు చేయాల్సి ఉండగా మరో ప్రాంతం వారు వచ్చి కొనుగోలు చేయటం భూములు లేనివారి ఆధార్ కార్డులను భూములు ఉన్న రైతులు తీసుకువెళ్లి యూరియాను అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. యూరియాను ఇవ్వకపోతే దీనిపై గందరగోళం చేస్తున్నారు. లింగపాలెం, చింతలపూడి మండలాల్లో పరిశీలిస్తే ఈ ఏడాది ఖరీఫ్, ఉద్యాన తోటలకు కలిపి ఇప్పటికి 23 వందల టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. లింగపాలెం మండలంలో 16 వేల ఎకరాలకు, చింతలపూడి మండలంలో 34వేల ఎకరాలకు యూరియా అవసరమని అధికారులు గుర్తించారు. లింగపాలెం మండలంలో అధికారులు గుర్తించిన ప్రకారం యూరియా సరఫరా జరిగినట్లు తెలిపారు. లింగపాలెం మండలంలో1500 టన్నుల యూరియాను రప్పిస్తున్నామని వచ్చిన యూరియాను అన్ని సహకార సంఘాల ద్వారా విక్రయించనున్నట్లు అధికారులు తెలిపారు.

లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర - కలిదిండి: కూటమి ప్రభుత్వం ప్రతి నెల 1వ తేదీన అందించే పెన్షన్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు.



సోమవారం మండలంలోని గోపాల పురం, వెంకటాపురం, పడమటిపాలెం, ఎస్ఆర్పి అగ్రహారం గ్రామాలలో ఎన్టీఆర్ పెన్షన్ నగదును లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ పెంచటం కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యం అని తెలిపారు.గత ప్రభుత్వం ఏడాదికి రూ.250 పెంచుకుంటూ వెళ్లిందని, కూటమి ప్రభుత్వం గెలవగానే మరుసటి నెల నుంచి రూ. 4 వేలు పెన్షన్ అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పోకల జోగిరాజు, ఏఎంసి మాజీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస చౌదరి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఆంధ్రాజు శ్రీనివాస్, చిట్టూరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కార తీరు పారదర్శకత, నాణ్యత ఉండాలి : జేసీ ధాత్రిరెడ్డి

విశాలాంధ్ర -ఏలూరు : అధికారులకు ప్రజలు ఇచ్చే అర్జీల పరిష్కార తీరు పారదర్శకంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి సూచించారు. వివిధ సమస్యలపై అధికారులకు అందజేస్తున్న అర్జీలు తిరిగి మరోసారి తెరిచేందుకు ఆస్కారం లేకుండా

సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డితో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, యస్ డిసి కె.భాస్కర్, జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, డిఆర్డీఏ పిడి ఆర్.విజయరాజు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి యం.ముక్కంటి, సర్వే సహాయ సంచాలకులు అన్సారీ, నగరపాలక కార్పొరేషన్ కమిషనరు ఎ.భానుప్రతాప్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేసి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా పరిష్కార చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-టి నరసాపురం: రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని మల్లుకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్ పర్సన్ శీలం సాయి వినయ్ తెలిపారు. వీరభద్రవరం గ్రామంలో ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు 30వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా సోమవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రం

ఆర్థిక పరిస్థితిలో ఉన్నప్పటికీ ఎన్నికల వాగ్దానాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం పించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నైనారపు జలపాలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

విశాలాంధ్ర - నరసాపురం :నరసాపురం మండలం తూర్పు తాళ్ళులో ఆదివారం రాత్రి గణేష్ నిమజ్జన శోభాయాత్రలో జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఈమన సూర్యనారాయణ, కడియం దినేష్, తిరుమల

నరసింహమూర్తి, గురుజు మురళి కుటుంబాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ , టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ కలిసి పరామర్శించారు.బాధితుల భౌతికకాయాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కష్టసమయంలో ప్రభుత్వం అన్ని విధాలా బాధిత కుటుంబాలను ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు.

తరలించబోయారు... తడబడ్డారు

తహసీల్దార్ కార్యాలయంలో వెలుగుచూసిన కలప బాగోతం

విశాలాంధ్ర-బుట్టాయిగూడెం: మండలం లోని ఇనుమూరులో 2016లో అక్రమంగా నరికి తరలించుకుపోతున్న టేకు కలపను రెవెన్యూ అధికారులు పట్టుకొని బుట్టాయి గూడెం తహసీల్దార్ కార్యాలయానికి చేర్చారు. తాజాగా ఎవరూ పట్టించుకోవడం లేదనుకుని తరలించడానికి ప్రయత్నించారు.

కానీ మీడియా నిఘానేత్రం కంటపడటంతో తడబడి, ఏమీ తెలియనట్లు కార్యాలయం వెనుక నుండి తీసుకువచ్చి కార్యాలయం ఎదుట పెట్టారు. వివరాల్లోనికి వెళితే ఇనుమూరు సంఘటనలో పట్టుకున్న కలపను తహశీల్దార్ కార్యాలయంకు తరలించి కొన్ని నెలలు కార్యాలయం ఎదురుగా ఉంచారు. కొంతకాలానికి ఆ కలపను కార్యాలయం వెనుక భాగానికి మార్చారు. ఇది జరిగి సుమారు నాలుగైదు ఏళ్లు కావడంతో ఎవరూ పట్టించుకోవడంలేదని అనుకున్నారో.... ఏమో తెలీదు గానీ.. సోమవారం సాయంత్రం

తహశీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న కలపను మండల పరిషత్ కార్యాలయం వైపు నుండి ప్రైవేట్ వ్యక్తులతో వ్యాన్లో లోడ్ చేసి, తరలించడానికి ప్రయత్నించారు. ఈ తరలింపు బాగోతం మీడియా కంటపడటంతో.. కలపను వ్యాన్లోకి లోడు చేసిన వ్యక్తులు ప్లేటు మార్చి కార్యాలయం వెనుక వైపున ఉన్న ఈ కలప వలన పాములు చేరుతున్నాయని.. కార్యాలయం ఎదుటి వైపునకు మారుస్తున్నామని చెప్పారు. ఈ కలప మార్చడం వెనుక నిజంగా పాములు కారణమా... లేక మరేదైనా ఉందా అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈ కలపపై గతంలో "ప్రకృతి సంపదకు చెద" అనే ప్రత్యేక కథనం విశాలాంధ్ర పత్రికలో ప్రచురితమైన సంగతి తెలిసిందే.

తమ్మిలేరుకు వరద ఉధృతి

- చిన్నంపేట కాజ్వే వద్ద ఇరువైపులా పోలీస్ పహారా
- సరిహద్దుప్రాంతంలో రాకపోకలకు అంతరాయం

విశాలాంధ్ర-చాట్రాయి : గత రెండు రోజుల నుండి తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల వలన తమ్మిలేరుకు వరద ఉధృతి పెరిగింది. సోమవారం సాయంత్రం నుండి చాట్రాయి ఎస్ఐ రామకృష్ణ చిన్నంపేట వైపు నుంచి రాకపోకలను నిలిపివేయగా చింతలపూడి ఎస్సై సురేష్ కుమార్ శివపురం వైపు నుండి రాకపోకలను నిలిపివేశారు. రెండు వైపులా పోలీస్ పహారాను ఏర్పాటు చేశారు. రెవిన్యూ పంచాయతీ సిబ్బంది కూడా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు . తెలుగురైతు జిల్లా అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు వరధ ఉధృతి పరిస్థితులపై చర్చించారు. తమ్మిలేరు నీటిమట్ట 349 అడుగులకు చేరడంతో తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు ఏఈ లాజర్ బాబు మాట్లాడుతూ బేతుపల్లి వద్ద నుండి 3అడుగుల వరద నీరు వస్తుందని 15వేల క్యూసెక్కులు పైగా వస్తున్న ఇన్‌ఫ్లోను బట్టి తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు రెగ్యులేటర్ నుండి దిగువకు నీరు విడుదల చేస్తున్నామని తెలిపారు.

ట్రాలీ అసోసియేషన్ అధ్యక్షుడిగా చిట్లూరి పుల్లారావు

విశాలాంధ్ర -జీలుగుమిల్లి :జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఉన్న హైస్కూల్ సెంటర్‌లో శ్రీ జగదాంబ తల్లి ట్రాలీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను సంఘం కోశాధికారి దారా మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చిట్లూరి పుల్లారావు నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం పుల్లారావు మాట్లాడుతూ డ్రైవర్ల సంక్షేమం, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ నాగరాజు,

సెక్రటరీ గుడ్ల రాంబాబుతో పాటు కార్యవర్గ సభ్యులు నర సింహ, జనార్ధన్, రవీంద్ర, బి. ప్రసాద్, వినోద్, మోహన్, గోపి, డేవిడ్, వై.శ్రీను, వి.శ్రీను, సునీల్, యాసిన్, కె. మహేష్, ఎం. ఆనంద్, ప్రశాంత్, రామకృష్ణ మరియు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం, దేవినేనివారిగూడెం గ్రామ కాపురస్తులు మోర్ల గణపతి S/o వెంకటేశ్వరరావుకి చెందిన ఒరిజినల్ పొలం డాక్యుమెంట్ No. 6791/2018 మోటార్ సైకిల్‌పై ద్వారకా తిరుమల బ్యాంక్‌కు వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. కావున దొరికిన వారు క్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు.

మోర్ల గణపతి, సెల్: 96181 07177

స్మార్ట్ రేషన్ కార్డును అందజేసిన ఎమ్మెల్యే ధర్మరాజు

విశాలాంధ్ర- ఉంగుటూరు : కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కిందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్స మట్ల ధర్మరాజు అన్నారు. సోమవారం ఉంగుటూరు మండలం కంసాలి గుంట గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే అందజేశారు . మండలానిక 25,507 స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చేయన్నారు . వారందరికీ వారి లబ్ధిదారులకు ఇంటికెల్లి అందజేస్తామన్నారు.

కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని డిమాండ్

విశాలాంధ్ర-చింతలపూడి: సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం చలో విజయవాడ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ కంచర్ల

బుచ్చిబాబు మాట్లాడుతూ సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. చలో విజయవాడకు అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నేతలు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుండ్రు రాజేంద్ర, కె.కాంతారావు, యు.ప్రభాకర్, టి. మురళి, పురేటి శ్రీనివాసరావు, కే. వేణు, కే.దామోదర్, జి. రాంబాబు, జి. అప్పారావు, అనంత్,మాణిక్యాలరావు, ఆనంద్, అజయ్, గోపాలకృష్ణ, ఎం. సురేష్ తదితరులు పాల్గొన్నారు. విజయవాడకు చింతలపూడి డివిజన్ నుండి దాదాపు 100 మంది వెళ్లారు.

గ్రామ పంచాయతీల వారీగా సామాజిక తనిఖీలకు సహకరించాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలంలో సెప్టెంబరు 1 నుండి 16వ తేదీ వరకు గ్రామ పంచాయతీల వారీగా మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం కింద తనిఖీలు జరిగే గ్రామ పంచాయతీల

సర్పంచులు ఎంపీ టీసీలు సంబంధిత అధికారులు సహకరించాలని మహాత్మా గాంధీ ఉపాధి హామీ తణుకు క్లస్టర్ ఏపీ డి, గణపవరం ప్రత్యేక అధికారి జివికె మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం గణపవరం మండలం ఎం జి ఎన్ ఆర్ ఇ జిఎస్18వ విడత సామాజిక తనిఖీలో భాగంగా సోమవారం గణపవరం మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గణపవరం ఎంపీడీవో ఆర్.బేబీ శ్రీలక్ష్మి , సోషల్ ఆడిట్ ఎస్ ఆర్ పి సత్యనారాయణ ,పంచాయతీరాజ్ ఎం ఈ కె. దుర్గా ప్రసాద్, ఇతర సామాజిక తనిఖీ డిఆర్పిలు, ఎన్ ఆర్ జి ఇ ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయ్‌కుమార్‌ను ఆదర్శంగా తీసుకోండి

విశాలాంధ్ర - ఉంగుటూరు: ఏపీఎస్ఆర్టీసీ శాఖలో విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన విజయ్ కుమార్ ను ఆదర్శవంతంగా తీసుకొని పనిచేయాలని ఏపీ రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. ఏపీఎస్ఆర్టీసీ తాడేపల్లిగూడెం డిపోలో 39 సంవత్సరాలుగా కండక్టర్గా, కస్టమర్- రిలేషన్

కోఆర్డినేటర్, సూపర్వైజర్ గా తాడేపల్లిగూడెం డిపోలో పనిచేస్తూ, ఉద్యోగ విరమణ చేసిన ఆర్టీసీ సూపర్వైజర్ దొంతల విజయకుమార్, దంపతులను ఆదివారం రాత్రి ఘనంగా సన్మానించారు. సభాధ్యక్షులుగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర ఉప అధ్యక్షులు గౌరవ ఆలపాటి సూర్యచంద్రరావు సభకు అధ్యక్షత వహించారు. తూర్పుగోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి వై.సత్యనారాయణ మూర్తి, తాడేపల్లిగూడెం డిపో మేనేజర్ సప్ప గిరిధర కుమార్, తాడేపల్లిగూడెంవిశ్రాంతి రెండో తరగతి ప్రత్యేక న్యాయమూర్తి బొమ్మిడి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల కోసం ఘర్షణ

విశాలాంధ్ర-వీరవాసరం: మండలంలోని నడపనవారిపాలెం గ్రామంలో వినాయక చవితి ఊరేగింపులో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల కారణంగా రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణపై రెండు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.రాజ్ కుమార్ తెలిపారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఇరు వర్గాలవారు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. ఫ్లెక్సీలు తొలగించాలన్న ఒక వర్గం సభ్యులు. ఫ్లెక్సీలు తొలగించకపోవడంతో మరొక వర్గం సభ్యులు అక్కడికి వచ్చి ఫ్లెక్సీలను తొలగించారు. దీంతో ఫ్లెక్సీలు చింపారంటూ పరస్పరం వాగ్వాదానికి దిగి కొట్టు కోవడంతో పలువురు గాయపడ్డారు. ఈ ఘర్షణలో ఒక యువకునికి తల పగలగా మరో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. తమ కుమారుడిపై దాడి చేస్తుండగా అడ్డు వెళ్లిన తల్లిపై సైతం ఒక సామాజిక వర్గానికి చెందిన యువకులు దాడి చేశారు. బాధితులు పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. వీరవల్లి భూలక్ష్మి, వాస్కురి వెంకటరావు ఇచ్చిన ఫిర్యాదులతో కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు

భవన నిర్మాణ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : భవన నిర్మా ణ కార్మికుల నూతన కమిటీని సోమవారం కొత్తపల్లి ముప్పారపు అచ్చియమ్మ కళ్యాణ మండపంలో దారా సోమరాజు అధ్యక్షతన భవన, ఇతర కార్మిక ఫెడరేషన్ నాలుగో మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కేంద్రం నుంచి సిహెచ్ రాజ్ కుమార్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకొని ఐదు తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఓటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల బోర్డును వెంటనే పునరుద్ధరించాలని, ముడి సరుకులు, ఇతర సామాగ్రిలపై అధిక ధరలు తగ్గించాలని అలాగే 50 సంవత్సరాలు నిన్న ప్రతి కార్మికుడికి పెన్షన్ విధానం అమలు చేసి అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు ఇల్లు నిర్మించుకునేందుకు రుణాలు ఇవ్వాలని తెలిపారు. అనంతరం 30 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మొగలి సూరిబాబు, కార్యదర్శిగా సిహెచ్ సాంబ శివ కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్ష,కార్యదర్శులు కేవివి సత్యనారాయణ, కే నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి అప్పారెడ్డి, జీవీఎస్ రెడ్డి, బి గంగాధర్ రావు, ఏ వాసు, ఏ సుబ్రహ్మణ్యం, సిహెచ్ చిన్ని, ఎం సూరిబాబు, ఎస్ సింహాచలం, పి విజయ్, ఎం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ పరిశీలించిన నోడల్ అధికారి

విశాలాంధ్ర - పెద పూడి : మండలంలోని రామేశ్వరంలో పింఛన్లు పంపిణీ విధానాన్ని నోడల్ అధికారి వీర పాండ్యాన్ పరిశీలించారు. సోమవారం పింఛన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నోడల్ అధికారి పెన్షన్ల పంపిణీ ఏ విధంగా జరుగుతుందో పరిశీలించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పింఛన్లు ప్రతి నెల సక్రమంగా పంపిణీ చేస్తున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి మండల అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మల్లిబాబు (కాకినాడ), సిఈవో లక్ష్మణరావు, ఎంపీడీవో కె నరేంద్ర రెడ్డి, తాహసిల్దార్ సీతాపతి రావు, డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ ఈవో భోగరాజు, ప్రసన్నాంజనేయులు తదితరులు ఉన్నారు.

ముగిసిన మొహర్రం సంతాప కార్యక్రమాలు

విశాలాంధ్ర - మామిడికుదురు : ఇమామ్ హుస్సేన్‌కు, కార్బలా అమరవీలకు మామిడికుదురు, నగరం గ్రామ ముస్లింలు ఘనంగా నివాళులు అర్పించారు. మొహర్రం ముగింపు సంతాప కార్యక్రమాలలో భాగంగా మామిడికుదురు గ్రామంలోని ఇమామ్ అలి రజా పంజాలో మాతం ప్రారంభించారు. అనంతరం మామిడికుదురు, నగరం గ్రామంలోని అన్ని పంజాలలో మాతం నిర్వహించారు. ఇమామ్ అలి రజా పంజా ముతవల్లి సయ్యద్ రజి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. మౌలానా సయ్యద్ అబ్బాస్ బాఖరి పాల్గొని ప్రశాంగించారు. అనంతరం భక్త బృందం బజ్మె ముంతజారీనే ఇమామ్ మహేది ఆధ్వర్యంలో భక్తులకు భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు.

చంద్రబాబు రాజకీయ ప్రస్థానంలో ఓ మైలురాయి

రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ల

విశాలాంధ్ర - మండపేట : తెలుగు రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన రాజకీయ ప్రస్థానంలో ఓ కీలక మైలు రాయిని చేరుకున్నారని రాష్ట్ర అంచనాల కమిటి చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు తొలిసారి ప్రమాణ స్వీకారం చేసి నేటికి 30 సంవత్సరాలు పూర్తయిందన్నారు. నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఆయన ఎన్నో ఎత్తుపల్లాలు చూశారన్నారు. 1995 సెప్టెంబర్ 1న ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన తొలిసారి బాధ్యతలు చేపట్టి పరిపాలనలో ఎన్నో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల వద్దకే పాలన, జన్మ భూమి, క్లీన్ అండ్ గ్రీన్, దీపం పథకం, ఆదరణ పథకం, ఎస్సీల రక్షణ కోసం పున్నయ్య కమీషన్ సూచనల అమలు, బీసీలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, పేదరిక నిర్మూలన-పి4 వంటి మరెన్నో కార్యక్రమాలను తీసుకొచ్చి ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేశారన్నారు. ప్రత్యేకించి, సాంకేతికతపై ఆయనకున్న ముందుచూపుతో హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణానికి పునాదులు వేశారన్నారు. ఇది ఐటీ రంగంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టిందన్నారు. ఆయన హయాంలోనే ఏర్పాటైన డ్వాక్రా సంఘాలు గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలం బనకు బాటలు వేశాయన్నారు. రాష్ట్ర రాజకీయాలకే పరిమితం కాకుండా జాతీయ స్థాయిలోనూ చంద్రబాబు కీలక పాత్ర పోషించి కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో, ఇద్దరు ప్రధానుల ఎంపికలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. 2004, 2009 ఎన్నికల్లో వరుస ఓటముల తర్వాత పదేళ్లపాటు ప్రతిపక్ష నేతగా కొనసాగిన సమయంలో ఆయన ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారన్నారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి, రాజధాని అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుట్టి, ఇటీవల ఎన్నికల్లో ఘన విజయంతో నాలుగోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించిన ఆయన ప్రస్తుతం నవ్యాంధ్ర పునర్నిర్మాణ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఇటువంటి అలుపెరుగుని రాజకీయ యోధున్ని ఎక్కాడ చూడలేదన్నారు. ఆ భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆయనకు ప్రసాదించి మరిన్ని ఉన్నత శిఖరాలు అవరోధించాలని ఈ సందర్బంగా ఎమ్మెల్యే కోరుకుంటున్నట్లు తెలిపారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పీ4 అమలు

విశాలాంధ్ర - కొత్తపేట : సమాజంలోంచి పేదరికాన్ని పారద్రోలడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల నుంచి పుట్టిన అద్భుతమైన పథకం పీ4 పథకమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం ఖండ్రిగ గ్రామంలో పేదరికంతో అల్లాడుతున్న

రెండు కుటుంబాలను దత్తత తీసుకున్న ఎమ్మెల్యే బండారు

చిర్రా సత్యనారాయణమ్మ, చిర్రా స్వామి కుటుంబాలను పీ4లో భాగంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దత్తత తీసుకున్నారు. ఇందులో భాగంగా నెలనెలా వారికి రూ. 3వేలు ఆర్థిక సహాయంగా అందించనున్నారు. తలదాచుకోవడానికి వారికి కనీసం గూడైనా లేకపోవడంతో వెంటనే పక్కా గృహాన్ని నిర్మించి ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. పీ4 పథకం విజయవంతం అయ్యేందుకు కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అంతర్జాతీయ ఆప్టికల్ సొసైటీ ఆఫ్ అమెరికా

ఆప్టికా విద్యార్థి విభాగం ప్రారంభం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ఆప్టికల్ సొసైటీ ఆఫ్ అమెరికా ఆప్టికా విద్యార్థి విభాగం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ డిప్యూటీ ప్రో-చాన్సలర్ విద్యార్థి విభాగ పోస్టర్‌ను ఆవిష్కరిస్తూ, ప్రస్తుత ప్రపంచంలో ఆప్టిక్స్ మరియు ఫోటోనిక్స్ ప్రాముఖ్యత ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఈ అధ్యాయం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో వివిధ శాస్త్రీయ కార్యక్రమాలు, పోటీలో పాల్గొనే అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వరంగల్) ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ సౌరభ్ రాయ్ అతిథి ఉపన్యాసం అందించారు. ఈకార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ డా ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్-ఛాన్సలర్లు డా రమాశ్రీ, డా ఆదిరెడ్డి రమేష్, రిజి స్ట్రార్. ఎస్ సురేష్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డా జి చిన్నారామ్, డా ఎన్ రాజేశ్వరరావు తదిత రులు పాల్గొని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీసభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సామాజిక పింఛన్లు

కోన సత్యనారాయణ

విశాలాంధ్ర - మండపేట : రాష్ట్రంలో పేద బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు కోన సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని 23, 24వ వార్డులలో జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు బొడ్డు రామకృష్ణ, కడియాల వెంకటలక్ష్మిలతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు వంటి వర్గాల కష్టాలను తగ్గించేందుకు ఎన్టీఆర్ బరోసా పెన్షన్లను ప్రతి నెల 1వ తేదీ ఉదయం ఇంటింటికీ వెళ్లి అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిపై చంద్రబాబు నాయుడు దృష్టి సారిస్తున్నారన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా కోర్టు : కాకినాడ

DOP No. 110/2024

Between :

గుడాల సన్ని బాబు ...పిటీషనర్

మరియు

గుడాల (కందెల్లి) కమల, W/o.సన్ని బాబు, D/o. శ్రీను, వయసు 23 సం॥, డోర్.నెం. 5-130-1, ఎస్.సి.పేట, వేట్లపాలెం, సామర్లకోట మండలం. ...రెస్పాండెంట్

పై నెంబరులో రెస్పాండెంటునకు ఎన్నిసార్లు నోటీసు పంపినను ఉద్దేశ్యపూర్వకముగా కావాలని కోర్టు వారి నోటీసులు తీరస్కరించుచున్నారు. కావున రెస్పాండెంటుకు ఈ ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా **ది.12-09-2025 సం॥ తేదిన ఉదయం 10.30 ని॥లకు** వాయిదా అయ్యి ఉన్నది. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడైనది. **ది.12-09-2025 సం॥తేది ఉదయం 10.30 గం॥** మీరు స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల కోర్టు వారి ముందు తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

దొమ్మేటి విల్సన్ రాయ్, అడ్వకేట్

కాకినాడ, సెల్: 99852 00523

ఆదిత్యలో ఇన్ఫోసిస్, సెంటమ్ ఫౌండేషన్ శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం, సూరంపాలెంలోని ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఇన్ఫోసిస్, సెంటమ్ ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన "ఎంపవరింగ్ నెక్స్ట్ జనరేషన్" అనే స్కిల్ అప్ ప్రోగ్రాం ప్రారంభం అయినట్టు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎమ్ శ్రీనివాసరెడ్డి తెలియజేసారు. 10 రోజుల పాటు జరిగే ఈ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు వ్యక్తిత్వ నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచన, ఉద్యోగ నైపుణ్యాలు మొదలైన అంశాలపై ఇన్ఫోసిస్ ప్రతినిధులు కె అవినాష్, ఎం జగదీశ్ కుమార్‌లు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేసారు. ఈ సందర్భంగా ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌టివియస్ కుమార్ మాట్లా డుతూ ఈ తరహా శిక్షణ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, ఇంగ్లీషు భాషపై పట్టు సాధించడం ఎంతగానో ఉపయోగపడుతుందని, ఫలితంగా క్యాంపస్ ప్లేస్మెంట్‌లో విజయం సాధిస్తారని తెలియజేసారు. ఈ సమావేశంలో ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల డీన్ ఏవి మాధవరావు, అసోసియేట్ డీన్ పొన్నాడ శ్రీనివాస్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పెన్షన్లు అందిస్తాం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : అర్హులైన వారందరికీ పెన్షన్లు అందిస్తామని, కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికి అన్యాయం జరగదని, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారులు మహమ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. సోమవారం కొంతమూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందించే కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల పాల్గొని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల వద్ద నుండి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యంగా దివ్యాంగుల నకిలీ సర్టిఫికెట్లు పుట్టించి, అనర్హులు చాలామంది పెన్షన్

పొందుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా వారందరిని రీ వెరిఫికేషన్ చేసి అనర్హులను తొలగించి, మరి కొంతమంది అర్హులకు ఇవ్వడానికి ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. ఆన్లైన్లో జరిగిన చిన్న చిన్న సాంకేతిక కారణాల వల్ల కొంతమంది అర్హులకు కూడా నోటీసులు రావడం జరిగిందని, ఈ విషయం ప్రభుత్వానికి తెలియడంతో దీనిపై ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వారు స్పందించి, నోటీసులు అందిన వారికి కూడా తక్షణమే పెన్షన్ అందించాలని ఆదేశాలు జారీ చేశారని వివరించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 4 వేల రూపాయల నుండి 15 వేల రూపాయల వరకు 24 రకాల పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పిన్నమ్మరెడ్డి ఈశ్వరుడు, రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ సుభాన్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, సొసైటీ చైర్మన్ అద్దాల శ్రీను, డైరెక్టర్ యమన నారాయణ గౌడ్, ఉండవెల్లి బంగార్రాజు, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక సేవలు ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన చట్టాలు ప్రజలకు సురక్షితమైన, నైతికమైన మరియు పారదర్శకమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం. సహాయక గర్భధారణ, సరోగసీ వంటి విధానాలను దుర్వినియోగం జరగకుండా నిరోధించడమే ఈ చట్టాల ఉద్దేశ్యం అని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. కె.వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రుల కలలను నెరవేర్చడంలో సహాయక సాంకేతికతలు ఉపయోగ పడుతున్నాయి. అయితే ప్రజలు తప్పనిసరిగా ప్రభుత్వం గుర్తించిన, రిజిస్ట్రేషన్ కలిగిన ఆసుపత్రులు /కేంద్రాలలో చికిత్స పొందాలన్నారు. అనుమతి లేని కేంద్రాలలో చికిత్స చేయించుకోవడం వలన ప్రమాదాలు, మోసాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. జిల్లాలోని అన్ని సెంటర్లు, సరోగసీ సంబంధిత కేంద్రాలు ఈ చట్టాల ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనుమతి లేకుండా ఎటువంటి చికిత్సా కేంద్రాలు నడపరాదన్నారు. నిర్దేశించిన నియమావళి ప్రకారం మాత్రమే సేవలు అందించాలని స్పష్టం చేశారు.

'పిజిఆర్ఎస్'కు విశేష స్పందన

విశాలాంధ్ర, కొవ్వూరు : మీ కోసం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించ దానికి చర్యలు తీసుకుంటున్నట్లు కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ ఎస్ - మీ కోసంలో వచ్చిన అర్జీలను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా, ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, సోమవారం రోజున 18 అర్జీలు మీకోసం పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించడం జరిగిందన్నారు. మీ కోసం పిజిఆర్ఎస్, 1100 నెంబర్ ద్వారా స్వీకరించిన ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు. డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు, మీకోసం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో తప్పనిసరిగా హాజరు కావడం ద్వారా ప్రజల సమస్యలు సమర్థవంతంగా పరిష్కరించాలన్న సూచనలను ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను నమోదు చేయడానికి 1100 - మీకోసం కాల్ సెంటర్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, అలాగే నమోదు చేసిన అర్జీ యొక్క యధార్థ స్థితిగతులను తెలుసుకోవచ్చని ఆర్డీవో వివరించారు.

13న జాతీయ లోక్ అదాలత్

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : సోమవారం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి గంధం సునీత , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఎన్.శ్రీలక్ష్మి వివిధ చిట్ ఫండ్ సంస్థల మరియు సంబంధిత న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 13వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా అధిక సంఖ్యలో బాధితులు తగు పరిహారం పొందేలా చర్యలు చేపట్టడానికి అవసరమైన వ్యూహాలను చర్చించారు. ఈ సమావేశంలోపెండింగ్లో ఉన్న చిట్ ఫండ్ మరియు ఇతర సంస్థల సివిల్, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులను గుర్తించి జాబితా తయారు చేయడం, రాజీ పడదగిన ఇతర కేసులను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం పై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమా వేశంలో చిట్ ఫండ్ సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయం

విశాలాంధ్ర - దేవరపల్లి: వికలాంగుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని దేవరపల్లి సొసైటీ చైర్పర్సన్ ఉప్పులూరి రామారావు పేర్కొన్నారు. దేవరపల్లిలో సోమవారం సాయంత్రం వికలాంగులకు పెన్షన్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతలు వికలాంగుల పెన్షన్లు కొన్నింటిని తీసివేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని ఆ ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి వైసిపి నేతలు ఓర్వ లేక పోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ పంపిణీ చేశారు వికలాంగులకు 6000 పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా విక లాంగులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ పెంచను 6000 రూపాయలు పెంచిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. దేవరపల్లి మండలంలో 10873 పెన్షన్లకు గాను4 కోట్ల 70 లక్షల రూపాయలు కాగా ఇందులో వికలాంగులకు 1352 మందికి81 లక్ష 96000 ఉన్నట్లు ఇంచార్జి ఎంపిడిఓ వై రాజారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు పిన్నమనేని నవీన్ నందిగం శ్రీధర్ జేష్ట సత్యనారాయణ ఎల్లమాటి అక్కిరాజు కవల సురేష్ గంగ్రోత్తు శ్రీనివాస్ ఓరుగంటి జగదీష్ పోలుమాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గిడుగు రామ్మూర్తి జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకున్న న్యూటన్

విశాలాంధ్ర - నిడదవోలు : తెలుగు భాష ఖ్యాతిని ఇనుమడింప చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు చిరస్మరణీయుడని డాక్టర్ డెక్కపాటి ఆడమ్స్ కొనియాడారు. రాజమహేంద్రవరంలోని లా హాస్పిన్ హోటల్లో తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండో ఇజ్రాయేల్ ఫ్రెండ్షిప్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ డెక్కపాటి ఆడమ్స్ మాట్లాడుతూ తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు మరువలేనివన్నారు. తెలుగు భాష సంస్కృతులను ఎవరూ మర్చిపోకూడదని పిలుపునిచ్చారు. నిడదవోలుకు చెందిన ప్రముఖ సామాజిక సంస్కర్త డాక్టర్ విప్పర్తి ఐజక్ న్యూటన్ పందు ఉపాధ్యాయుడిగా తెలుగు భాష అభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి గిడుగు రామ్మూర్తి పంతులు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించారు. ఇది న్యూటన్ పండుకు 61వ అవార్డు అని న్యూటన్ పండు తెలిపారు కార్యక్రమంలో పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు అద్దంకి రాజా యోనా పాల్గొన్నారు.

ఊపిరి పీల్చుకున్న దివ్యాంగులు

విశాలాంధ్ర - తాళ్లపూడి : మొన్నటి వరకు పెన్షన్లు వస్తాయో లేదో అనుకున్న దివ్యాంగులకు ఎప్పటిలానే ఎటువంటి వంటి అభ్యంతరం లేకుండా పంపిణీ చెయ్యటంతో దివ్యఅంగులు ఊపిరి పీల్చుకున్నారు. గత నెలలో అధికారులు పంపిన నోటీసులతోను, వైద్యాధికారులు చేసిన వైద్య పరీక్షలు తోను దివ్యఅంగులు ఆందోళనకు గురయ్యారు. సోమవారం ఒకటవ తేదీ యధాతథంగా పింఛన్లు పంపిణీ కావటంతో దివ్యఅంగులు ఆనందం వ్యక్తం చేశారు.

సీపీఎస్ రద్దు కోరుతూ చలో విజయవాడ

విశాలాంధ్ర - తాళ్లపూడి : ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, సీపీఎస్, జి.పి.ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం విజయవాడ ధర్నాచౌక్లో జరిగిన మహాధర్నాకు తాళ్లపూడి నుంచి 30మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు బస్లో బయలుదేరారు. ఏ.పి.సి.పి.ఎస్ జిల్లా అధ్యక్షుడు జోడాల వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో సి.పి.ఎస్ ఉద్యోగులకు సెప్టెంబర్ 1 బ్లాక్ డే అని పాత పెన్షన్ సాధనే తమ ధ్యేయమని జోడాల అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, బారనాల శంకర్, జె.లక్ష్మీపతి, రమాదేవి, మునేశ్వరరావు, రామకృష్ణ, రాము, వెంకటరమణ, ప్రసన్నకుమార్, మణికంఠ, మంజు, మౌనిక, సూర్యమనోజ్ఞ, ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - చాగల్లు: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన 7,89,529 రూపాయల చెక్కులను కొవ్వూరు శాసనసభ సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు స్వయంగా వారి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక చాగల్లు గ్రామం, నందిగంపాడు బ్రాహ్మణగూడెం, ఉనగట్ల చంద్రవరం దారవరం మార్కొండపాడు గ్రామాలలో మొత్తంగా 13 మందికి సహాయ నిధిని చెక్కుల ద్వారా అందించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఎంతో జాప్యం జరిగేదని కానీ మన కూటమి ప్రభుత్వంలో వెంటనే నిధులను విడుదల చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

సీపీఎస్ రద్దు చేయాలి

విశాలాంధ్ర - దేవరపల్లి : :సెప్టెంబర్ 1వ తేదీను సిపిఎస్ వ్యతిరేక దినోత్సవంగా భావిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ను రద్దు చెయ్యాలని కోరుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ నిరసించారు. ఉద్యోగులకు సంఘీభావం తెలియపరుస్తూ దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగస్తులు అందరూ భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి తమ నిరసనను తెలియజేశారు.

వందే భారత్ రైలు ఢీకొని వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర - నిడదవోలు : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం బసివిరెడ్డిపేట ఇందిరానగర్ ల మధ్య రైల్వే ట్రాక్ దాటుతూ వందే భారత్ రైలు ఢీకొని వృద్ధురాలు మృతి చెందినట్లు నిడదవోలు జి ఆర్ పి ఎస్ ఐ అప్పారావు తెలిపారు. మృతి చెందిన వృద్ధురాలు తాడేపల్లిగూడెం మండలం తెలికిచర్ల గ్రామానికి చెందిన రేకపల్లి సీతమ్మగా గుర్తించారు.

రెండేళ్ల చిన్నారిని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ఆపన్న హస్తాలు..

'విశాలాంధ్ర' కథనానికి స్పందించిన దాతలు.

విశాలాంధ్ర - కొవ్వూరు : తీవ్ర అనారోగ్యంతో, ఎవరు మార్పిడి అవసరమైన చికిత్సతో బాధపడుతున్న రెండేళ్ల చిన్నారి సంగాపు ధృతిక శ్రీవల్లిని ఆదుకోవడానికి కొంతమంది దాతలు ముందుకు వచ్చారు. సోమవారం విశాలాంధ్రలో ప్రచురతమైన చిన్నారిని ఆపన్న హస్తాలు ఆదుకోవాలంటూ వచ్చిన కథనానికి పలువురు దాతలు స్పందించారు. ఈ సందర్భంగా తండ్రి వెంకటేష్ తల్లి భవానీలు విశాలాంధ్రతో మాట్లాడుతూ మీ పేపర్లో వచ్చిన కథనం వల్ల కొంతమంది దాతలు ముందుకు వచ్చారని, అదేవిధంగా మరికొంతమంది ముందుకు వచ్చి దాతలు సహకరిస్తే చిన్నారికి స్వస్థత చికిత్స (లివర్ మార్పిడి) జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తండ్రి వెంకటేష్ చికెన్ షాప్ లో చికెన్ కొట్టే వ్యక్తిగా జీవనం సాగిస్తుండగా ఆమె భార్య భవాని చిన్నారి ఆరోగ్యాన్ని చూసు కుంటూ గృహిణిగా కొనసాగుతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని తమ జీవితాలను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. తండ్రి వెంకటేష్ సెల్ నెంబర్ 9704529557 కాగా తల్లి సెల్ నెంబర్ 8886 404878 అని తెలిపారు.

స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - తాళ్లరేవు : కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం కోరంగి పంచాయతీ సీతారామపురం షాపు నెంబర్ 19లో కూటమి ప్రభుత్వం నూత నంగా కోడ్‌తో ముద్రించిన స్మార్ట్ రైస్ కార్డులను ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెల్లి వివేకానంద నంద మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇంకా ముందు ముందు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తుంది అన్నారు. మాజీమంత్రి చిక్కాల మాట్లాడుతూ నన్ను 5 సార్లు యంయల్ఏగా ఎన్నుకోవడంలో కీలకమైన తాళ్ళరేవు మండలం ప్రజలు అందరికీ కృతజ్ఞతలు

అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతీ కుటుంబంకు అందేవిధంగా చూడాలన్నారు. ముఖ్య అతిథి పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలే కాకుండా అభివృద్ధి కూడ చేసి చూపించిన నాయకులు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అప్పులకూ వడ్డీలు కడుతూ ఇచ్చిన ప్రతీ హామీనీ నెరవేరుస్తూ మంచి ప్రభుత్వంగా ప్రజలు ఆశీర్వదించారు అన్నారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ త్రినాథరావు, రెవెన్యూ సిబ్బంది, టేకుమూడి లక్ష్మణరావు, బాబ్జీ రాజు, ధూళిపూడి వెంకటరమణ (బాబి), మందాల గంగ సూర్యనారాయణ, పొన్నమండ రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, బూరిబాబు, త్రిమూర్తులు, భాస్కర రాజు, జక్కల ప్రసాద్, సర్పంచ్ మంగేష్, వినోద్, పిల్లి సత్తిబాబు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ పట్ల యువత అప్రమత్తం

-పెద్దాపురం సీఐ విజయశంకర్

విశాలాంధ్ర - పెద్దాపురం : మాదవ ద్రవ్యాలు, ర్యాగింగ్ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని పెద్దాపురం సీఐ విజయశంకర్ అన్నారు. మండలంలోని దివిలి కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్ఐ మౌనిక అధ్యక్షతన సోమవారం మాదక ద్రవ్యాలు, ర్యాగింగ్ రహదారి భద్రతలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ విజయశంకర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడుచుకోవాలన్నారు. కళాశాలల్లో ర్యాగింగ్ జోలికి పోవద్దని, ర్యాగింగ్కు పాల్పిడితే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్‌జి రెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పింఛన్లతో నిరుపేదలకు భరోసా: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

విశాలాంధ్ర - గండేపల్లి : ప్రతి నెల ఒకటో తేదీన నిరుపేదల ఇళ్ల వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తూ కూటమి ప్రభుత్వం నిరుపేదల కళ్ళల్లో ఆనందం నింపుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొని మంచానికే పరిమితమైన తాండ్రంగి వీర బ్రహ్మానందం, అనుకూల విజయ కుమార్, పంచకట్ల కాటమ రాజులకు ఇంటింటికి వెళ్లి 15 వేల రూపాయలు పింఛన్ సొమ్ములను అందించారు. ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, అడబాల భాస్కరరావు, కుంచే రాజా, సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, ఎండిఓ కర్రి చంద్రరావు, యర్రంశెట్టి బాబ్జి, చిన్న శ్రీను, రామకుర్తి నం సింహ, త్రిమూర్తులు, కాటేపల్లి భద్రం, తెలగ రెడ్డి భద్రం, పాల్గొన్నారు.

చిట్టబ్బాయ్ విగ్రహానికి నివాళులు

విశాలాంధ్ర - అమలాపురం : మాజీ ఎమ్మెల్యే చిట్టబ్బాయి 77వ జయంతి కార్యక్రమం వైసీపీ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో అమలాపురం గడియార స్తంభం సెంటర్లో సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిట్టబ్బాయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమలాపురం నియోజకవర్గ వైసిపి కో ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ వైసీపీ పార్టీ పార్లమెంట్ పరిశీలకు రాలు జక్కంపూడి విజయలక్ష్మి, వైసీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, వైసిపి పార్టీ పట్టణ అధ్యక్షులు సంసాని వెంకట చంద్రశేఖర్, చిట్టబ్బాయి సతీమణి అరుణ, ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణ రావు. బొమ్మి ఇజ్రాయిల్, జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి, పాముల ప్రకాష్, వైసిపి నాయకులు రెడ్డి సత్య నాగేంద్రమణి, గొవ్వాల రాజేష్, దొమ్మేటి రాము, కుడుపూడి కుటుంబ సభ్యులు కుడిపూడి భరత భూషణ్, బాల లక్ష్మణ్ గోపాల్, శైలజ, హారిక పాల్గొన్నారు.

పుదుచ్చేరి ముఖ్యమంత్రిని వినతి పత్రం అందజేత

విశాలాంధ్ర - యానాం : ఇటీవల ఐలాండ్ నెంబర్ 3లో ఓఎన్జిసి గ్యాస్ పైప్ లైను లీకైన సంఘటనకు సంబంధించి యానాం నియోజక వర్గంలో ఉన్న అందరికీ నష్టపరిహారం అందించాలని ముఖ్యమంత్రి రంగస్వామిని కలిసి వినతి పత్రం అందజేసిన ప్రజానాయకుడు తోటరాజు. ఈ మేరకు యానాం నుండి పుదుచ్చేరి వెళ్లి ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ యానాం నియోజకవర్గం పరిధిలో జరిగిన ఈ దురదృష్టకర సంఘట నకు సంబంధించి ప్రతి ఒక్కరికి పరిహారం అందించాలని ఇటువంటి సంఘట నలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టే విధంగా చమురు సంస్థలపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ముఖ్యమంత్రిని తోట దుశాలువాతో సత్కరించారు. కృష్ణ, కోటి మున్నా, రెడ్డి సత్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలపై తూర్పుగోదావరి జిల్లాకు మూడో స్థానం

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : "ప్రభుత్వ ఆరోగ్య సేవలపై రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఫీడ్‌బ్యాక్ సర్వేలో తూర్పు గోదావరి జిల్లా 3వ స్థానాన్ని సాధించిందని డి.ఎమ్. హెచ్వో వెంకటేశ్వర రావు సోమవారం ఒక ప్రకట నలో తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ పి ప్రశాంతి వారి మార్గదర్శకం , సూచనల మేరకు, వైద్య సిబ్బందితో సమన్వయం చేసు కుంటూ పారదర్శకతతో, సమయానుకూలంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందడుగు వేస్తూ ప్రజా సేవలో కృషి కొనసాగి స్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రజా సేవలు అందించే క్రమంలో ఐ వి ఆర్ ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ ద్వారా తమ అభిప్రాయం వ్యక్తం చెయ్యాలని, తద్వారా మరింత మెరుగ్గా పౌర సేవలు అందించే దిశలో చర్యలు తీసు కోవడం జరుగుతుంది అని తెలియ చేస్తూ, రానున్న రోజుల్లో ప్రథమ స్థానం సాధించే దిశగా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మున్సిపల్ సిబ్బంది ఆందోళన

విశాలాంధ్ర - యానాం : యానాం మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలకోసం చేస్తున్న ఆందోళన రెండు రోజుల సెలవులు తర్వాత సోమవారం ఉదయం నుండి మరలా సిబ్బంది ఉద్యమం బాట పట్టారు. ప్రభుత్వం మున్సిపల్ సిబ్బందికి వేతనాలు అందించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆందోళన బాట పట్టారు. స్థానిక జెండా స్తంభం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు సిబ్బంది ఆందోళన చేస్తున్నారు. యానాంలో సిబ్బంది విధులకు సెలవు పెట్టి ఆందోళన చేస్తున్నారు.

చెయ్యేరులో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - అమలాపురం : పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన చెయ్యేరు జనసైనికులు, పండుగ వాతావరణంల సాగిన రక్తదాన శిబిరం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజుకి ఒకరోజు ముందుగానే కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జనసేన నాయకులు వేగుళ్ళ లీల కృష్ణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆయన ఆకాంక్షించారు. 100 యూనిట్లు రక్త సేకరణ లక్ష్యంగా రక్తదాన శిబిరం సాగుతుందని త్సవటపల్లి మణికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ఏఎంసి చైర్మన్ ఒగూరు భాగ్యశ్రీ, దాట్ల పృథ్వి, గుద్దటి జమ్మి, కాట్రేనికోన మండల టిడిపి అధ్యక్షులు చెల్లి సురేష్, టివిబి నారాయణస్వామి, చెయ్యేరు సొసైటీ చైర్మన్ త్సవటపల్లి శ్రీనివాస్, గోదాసి పుండరీస్, బసవ మురళి, కాయల బలరాం, అక్కల బాలకృష్ణ, నంద్యాల బ్రహ్మాజీ, గంధం అన్నవరం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా 'ఓనం' సంబరాలు

విశాలాంధ్ర - రాజానగరం : కులమతాలకు అతీతంగా వేడుకలు నిర్వహించడంలో తమ విద్యా సంస్థలు ప్రథమ వరసలో ఉంటాయని జిఎస్ఎల్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ గన్ని సందీప్ అన్నారు. మండలం లోని జిఎస్ఎల్ వైద్య కళాశాల,స్వతంత్ర నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి ఓనం సంబరాలను సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. దీనిలో భాగంగా కేరళ సాంప్రదాయిక వాయిద్యమైన చెండా(డప్పులు) కొట్టి అందర్నీ ఆశ్చర్యపరిచారు. మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ గన్ని సందీప్ చెండా వాయిస్తుంటే విద్యార్థులు అందుకు అనుగుణంగా డ్యాన్సులు చేస్తూ ఓనం పండుగను నిర్వ హించారు. అనంతరం విద్యార్థులు కేరళ సంప్రదాయమైన దుస్తులు ధరించి చెండా మోగిస్తూ డ్యాన్సులు చేస్తూ కేంపస్ అంతటా తిరుగుతూ సంబరాలు జరుపుకున్నారు.

ఇలియోస్బ్రూవరీలో కింగ్‌ఫిషర్ ఉత్పత్తి ప్రారంభం

విశాలాంధ్ర-రాజమండ్రి: హైనెకెన్ కంపెనీ లో భాగమైన యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యుబిఎల్), ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరిలో ఇటీవల లీజుకు తీసుకున్న ఇలియోస్బ్రూవరీలో తమ ప్రతిష్ఠాత్మక బ్రాండ్ కింగ్‌ఫిషర్ ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ సందర్భంగా యునైటెడ్ బ్రూవరీస్ డైరెక్టర్ వివేక్ గుప్తా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో యుబిఎల్ తమ తయారీ కార్యకలాపాలను బలోపేతం చేస్తోంది అని నిదర్శనగా ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో కూడిన ఇలియో స్బ్రూవరీ ప్రతి నెలా 4.5 లక్షల బీర్ కేసుల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. దీనితో శ్రీకాకుళంలోని బ్రూవరీ సామర్థ్యంతో కలిపి నెలకు 12 లక్షల కేసుల బీరు తయారీ సామర్థ్యాన్ని చేరుకుంటుందన్నారు. తద్వారా అధిక నాణ్యత గల బీర్ కోసం ఈ ప్రాంతంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చగలదు అని చెప్పారు. "ఇలియో స్బ్రూవరీలో ఉత్పత్తిని ప్రారంభించటం అనేది ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన వృద్ధి పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు. ఉత్పత్తిని స్థానికీకరించడం, మా సరఫరా చైన్ ను బలో పేతం చేయడం , స్థానిక పర్యావరణ వ్యవస్థ కు దీర్ఘకాలిక విలువను సృష్టించడం ద్వారా, పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడానికి మేము మంచి స్థితిలో ఉన్నాము అని చెప్పారు. ప్రగతిశీల విధాన వాతావరణం , రాష్ట్రంలో మా ఉమ్మడి బ్రూవరీ నెట్‌వర్క్ మద్దతుతో కింగ్‌ఫిషర్ ప్రేమికులకు స్థిరంగా మంచి సేవలు అందించగలమని మేము నిర్ధారిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికి, స్థిరమైన వృద్ధిని పెంపొందించడానికి , పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు. ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి ద్వారా 500 కంటే ఎక్కువమంది జీవనోపాధికి ఇలియోస్బ్రూవరీ మద్దతు ఇస్తుందని, ఇందులో ప్యాకేజింగ్, లాజిస్టిక్స్ మరియు పంపిణీ వంటి అనుబంధ పరిశ్రమలలో అవకాశాలను సృష్టించడం కూడా ఉంటుందని తెలిపారు.

జీవిత బీమా పాలసీలు విక్రయించడంలో ఏజెంట్ పాత్ర కీలకం: మునిసిపల్ కమిషనర్

విశాలాంధ్ర - పిఠాపురం : భారతీయ జీవిత బీమా పాలసీలు విక్రయించడంలో ఏజెంట్ పాత్ర కీలకమని పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు అన్నారు. భారతీ య జీవిత బీమా వారోత్సవాల్లో భాగంగా 69వ వారోత్సవ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు పాల్గొన్నారు. భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి వారి పాలసీలు తీసు కోవడం ద్వారా కుటుంబానికి ఎంతో ఆర్థిక భద్రత ఉంటుందని అన్నారు. పిఠాపురం ఎల్ఐసి శాఖ కార్యాల యంలో జ్యోతి ప్రజ్వ లన అనంతరం పాలసీ దారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈనాడు జీవిత బీమా పాలసీలు తీసుకోవడంలో ప్రతి ఒక్కరు ముందుకు వస్తున్నారని పొదుపుతో పాటు కుటుంబానికి ఆర్థిక భద్రత ఉండడానికి ఎల్ఐసి పాలసీలు ఎంతో ఉపయోగపడు తున్నాయన్నారు. బ్రాంచ్ మేనేజర్ జూపూడి రాము మాట్లాడుతూ భారతీయ జీవిత బీమా సంస్థ ద్వారా వచ్చే ఆదాయం దేశంలో మౌలి క సదుపాయాల కల్పనకు కృషి చేస్తుంద న్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టా రు. వార్డు కౌన్సిలర్ బొజ్జ రామయ్య, అసి స్టెంట్ బ్రాంచ్ మేనేజర్ వి శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు సుబ్రహ్మణ్యం, రూప, వర్ధిని దేవి ,డెవలప్మెంట్ ఆఫీసర్లు శ్రీనివాస్, ప్రవళిక, ప్రసాద్, చాముండేశ్వరి, పావని, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యద ర్శులు కర్నీడి ఏడుకొండలు, రామరాజు ఏజెంట్స్ అసోసి యేషన్ ప్రతినిధులు, పాలసీదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కమిటీలదే బాధ్యత

విశాలాంధ్ర - కరప : వినాయక నిమజ్జనాలు చేసేటప్పుడు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక నిమ జ్జన కమిటీలు బాధ్యతగా వ్యవహ రించాలని ఎస్సై టి సునీత పేర్కొన్నారు. ఊరేగింపులు చేసేటప్పుడు డ్రైవర్ వాహనం వదిలి ఎక్కడికి వెళ్ళరాదని, మద్యం సేవించి ఊరేగింపులు నిర్వహించరాదని, డీజే వంటి సౌండ్ పెంచి ఆడరాదని ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం రాకుండా కమిటీ పూర్తి బాధ్యత వహించి నిమజ్జనాలు చేయాలని ఎస్సై తెలిపారు. నిబంధనలు ఎవరు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

సీపీఐ సీనియర్ నాయకులు
పూడి సుబ్బారావు మృతి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: సీపీఐ తాడేపల్లి గూడెం పట్టణ సీనియర్ నాయకులు, రెండుసార్లు సీపీఐ తరపున మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికై విశేషసేవలు అందించిన పూడి సుబ్బారావు (90) ఆదివారం రాత్రి స్థానిక యాగర్లపల్లిలోని స్వగృహంలో కన్నుమూశారు. ఆయనకు నలుగురు కుమారులు. ఆయన సతీమణి, మహిళా నాయకురాలు పూడి ఎర్రాయమ్మ గతంలోనే కన్నుమూశారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని యాగర్లపల్లిలో 1960వ దశకం నుండి పూడి సుబ్బారావు యువజన సమాఖ్య, వ్యవసాయ కార్మికసంఘంలో పనిచేశారు. ఆనాడు అమరజీవి ఎవిఎన్ కపర్దికి చెందిన పొలాల్లో వ్యవసాయాన్ని చూసు కుంటూ ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ సీపీఐలో చేరారు. మిల్లు కార్మికులు, రోజుకూలీలు, చేతి వృత్తులవారు, చిరు వ్యాపారులు ఎక్కువగా నివసించే యాగర్లపల్లిలో 1940 వ దశకం నుండి కమ్యూనిస్టు పార్టీ బలంగా ఉండేది. పంచాయతీ రోజులనుంచి ఎన్నికల్లో సీపీఐ పోటీ చేసి గెలు పొందుతూ వచ్చింది. మున్సిపల్ ఎన్నికల్లో కూడా సీపీఐ అభ్యర్థిగా పూడి సుబ్బారావు 1981లో తొలిసారి 19 ఓట్ల తేడాతో ఓడిపోయినా ఆ తర్వాత రెండుసార్లు సీపీఐ అభ్యర్థిగా గెలు పొందారు. వార్డులో ప్రజలకు రేషన్ కార్డులు, ఇళ్లస్థలాలు, పింఛన్లు వంటి సంక్షేమ పథకాలు అమలు చేయించ డంలో సుబ్బారావు విశేష కృషి చేశారు.

కాల్వగట్ల ఆక్రమణలు తొలగించిన సందర్భంలో నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు ఇప్పించి, గృహనిర్మాణ పథకం కోసం పోరాటం చేసి అమలు చేయిం చారు. అప్పటి తహసీల్దార్ సోమేపల్లి వెంకట సుబ్బయ్య పేరిట ఏర్పడ్డ కాలనీ నిర్మాణంలో పూడి సుబ్బారావు ముఖ్యపాత్ర పోషిం చారు. వార్డులో యువజన, విద్యార్థి, మహిళా, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఏఐటీయూసీ, ప్రజానాట్య మండలి శాఖలు బలంగా నిర్మించడంలో పూడి సుబ్బారావు, ఆయన సతీమణి ఎర్రాయమ్మ, వారి కుమారులు నలుగురూ సత్యనారాయణ, వెంకట్రావు, శ్రీనివాసరావు, లక్ష్మణ్ కీలకపాత్ర పోషించారు. పూడి సుబ్బారావు మృతి సమాచారం తెలిసి ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు డి.సోమసుందర్, మానవత రాష్ట్ర అభివృద్ధి కమిటీ చైర్మన్ సాగిరాజు జానకిరామరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల నాగేశ్వరరావు, సీపీఐ పెంటపాడు మండల సమితి కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, ఏరియా కమిటీ నాయ కులు వంక అప్పారావు తదితరులు సుబ్బారావు భౌతిక కాయంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పిం చారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సీపీఐ కామవరపుకోట సమితి సంతాపం : పూడి సుబ్బారావు మృతికి సీపీఐ కామవరపుకోట మండల కన్వీనర్ టీవీఎస్ రాజు, సహాయ కన్వీనర్ గుద్దేటి సత్యనారాయణ ప్రగాఢ సంతాపం తెలిపారు. పూడి సుబ్బారావు తన యావత్ జీవితాన్ని పార్టీ నిర్మాణానికి, ప్రజా పోరాటానికి అంకితం చేశారని పేర్కొన్నారు. ఆయన మృతికి మండల కన్వీనింగ్ కమిటీ సభ్యులు చలమాల శ్రీనివాసరావు, మీసుగల దుర్గారావు, బొడ్డు సిద్ధు, ప్రజానాట్య మండలి సీనియర్ బుర్రకథ కళాకారులు సబ్బి కనకారావు, వీరమల్ల సత్యనారాయణ, ప్రజానాట్య మండలి గాయకులు కంకిపాడు ఏసు పాదం, ముళ్లగిరి అలెగ్జాండర్, నరం లెనిన్, తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

విద్యార్థులకు అస్వస్థత

- బాధితులంతా ఒకే తరగతి
- స్థానిక పిహెచ్ సీలో చికిత్స
- కుక్కునూరు ఉన్నత పాఠశాలలో ఘటన

విశాలాంధ్ర - కుక్కునూరు : ఒకే తరగతి చదువుతున్న సుమారు 10 మంది విద్యార్థులు అకస్మాత్తుగా వాంతులు చేసుకొని అస్వస్థతకు గురైన ఘటన సోమవారం కుక్కునూరు ఉన్నత పాఠశాలలో చోటు చేసు కుంది. వివరాల ప్రకారం 6వ తరగతి చదువుతున్న 10 మంది విద్యార్థులు మధ్యాహ్నం భోజనం అనంతరం వాంతులు చేసుకొని నీరసించారు. విషయాన్ని గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హుటాహుటిన తరలించి చికిత్స అందించారు.వైద్యం అనంతరం విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం లేదని మెడికల్ సిబ్బంది తెలిపారు. విద్యార్థులు విరామ సమయంలో షాపుల వద్ద కొనుగోలు చేసిన తినుబండారాలు తినడం వలన అస్వస్థతకు గురైనట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు.ఎటువంటి తినుబండారాలు తినలేదని భోజనం అనంతరం వాంతులు జరిగినట్లు ఒకరిద్దరు విద్యార్థులు వాపోతున్నారు. ఈ సంఘటన పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అక్రిడేషన్ కార్డుల గడువు పొడిగింపు

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు 31.8.2025తో ముగుస్తున్నందున అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు, అనగా, సెప్టెంబర్ 1, 2025 నుండి నవంబర్ 30, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ చేసే వరకూ రెంటిలో ఏది ముందు జరిగితే అప్పటి వరకు పొడిగింపు నకు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారని జిల్లా సమాచార పౌర సంబంధ అధికారి, కాకినాడ దాసరి నాగార్జున ఒక ప్రకటనలో తెలియజేసారు. ప్రస్తుతం ఆగస్టు 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు సెప్టెంబర్ 1, 2025 నుండి నవంబర్ 30, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆయన తెలిపారు.

జోరుగా సామాజిక పింఛన్ల పంపిణీ

12 గంటలకే 82 శాతం పింఛన్లు అందజేత : కలెక్టర్

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : జిల్లాలో తొలిరోజు సామాజిక పింఛన్ల పంపిణీ ఉత్సాహభరితంగా సాగింది. తెల్లవారుజామున 6 గంటల నుండి జిల్లా అధికారులు, ఎమ్మె ల్యేలు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు ఆయా ప్రాంతాల్లో పింఛన్లను సందడి వాతావరణం పంపిణీ చేశారు. ఇందులో భాగంగానే ఏలూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డు, రామకృష్ణాపురంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పరిశీలించి నేరుగా పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్లు దారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకే మొత్తం 2,61,221 మంది లబ్ధిదారులకు గాను 2,14,672 మందికి రూ 93 కోట్లు (82 శాతం) పింఛన్లు అందజేసారు. ఏలూరు నగరంలో 79 సచివాలయ పరిధిలో 498 మంది సిబ్బంది 28,121 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. వీరి వెంట నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, నగరపాలక సంస్థ కో-ఆప్షన్ మెంబర్ ఎస్ఎంఆర్.పెదబాబు, కార్పొరేటరు జి.ఆదిలక్ష్మి ప్రసాద్, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, మున్సిపల్ కమిషనర్ ఏ.భానుప్రతాప్, తహశీల్దారు గాయిత్రీ, ఆర్ ఎన్ ఆర్.నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

వనరులు దోచి పెడుతున్న కూటమి ప్రభుత్వం

కోస్టల్ కారిడార్ రాసి ఇచ్చేయటానికి సన్నాహాలు

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : ఏదైనా రాష్ట్రం లేక దేశం అభివృద్ధి చెందాలి అంటే అక్కడ లభించే వనరులను సద్వినియోగం చేసుకుంటే తద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధి చెందుతాయి. కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం అలా ఉన్న వనరులన్నీ ప్రైవేట్ సంస్థలకు అప్పనంగా ఇచ్చేస్తూ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని రాష్ట్ర వైఎస్సార్సీపీ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ జమ్ములమడక నాగమణి ధ్వజమెత్తారు. శ్రీకాకుళం జిల్లా పలు ప్రాంతాల్లో సముద్రపు ఇసుకలో పలు ఖనిజాలు వేరు చేసి ఎగుమతులు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం పై జమ్ములమడక కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో కృష్ణా, గోదావరి బేసిన్‌లో చమురు, గ్యాస్ వనరులను ప్రైవేట్ సంస్థలకు ఇచ్చేసాయన్నారు. లక్షల కోట్ల రూపాయలు ఆదాయ మార్గాలు ఉన్న వాటిని ఇక్కడ ప్రజలకు ఏమాత్రం లబ్ధి చేకూర్చకుండా కేవలం ప్రైవేట్ సంస్థల ఆదాయాలు పెరగడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశ పూర్వకంగా సహాయ సహకారాలు అందిస్తున్నా యని అర్థమవుతుందన్నారు. ప్రస్తుతం కోస్టల్ క్యారిడార్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నెల్లూరు జిల్లా నుండి ఇచ్ఛాపురం వరకు దాదాపు వందల కిలోమీటర్లు సముద్ర తీర ప్రాంతం ఉందని, ఈ ప్రాంతంలో అత్యంత విలువైన ఖనిజ సంపద ఇప్పుడు గుర్తించబడింది అదే సముద్రపు సాండ్...అంటున్నారని, సముద్రపు ఇసుక నుండి అత్యంత విలువైన ఇటాలియన్ లాంటి ఖనిజాలు దాదాపు 8 రకాలు లభిస్తాయని శాస్త్రవేత్తలు తేల్చారని పేర్కొన్నారు. ఇప్పుడు దేశంలో ఉన్న బడా కంపెనీల కన్ను వీటిపై పడిందని, ఆంధ్రప్రదేశ్లో భీమిలి ప్రాంతంలో శ్రీకాకుళం జిల్లా గార మండలంలో దాదాపు 900 ఎకరాలు, విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలో 90 ఎకరాల్లో ఈ ఇసుక తవ్వకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడానికి దాదాపు ఖాయం చేసినట్లు తెలుస్తుందన్నారు. కేవలం 2000 కోట్ల రూపాయలు పెట్టుబడితో లక్షల కోట్ల రూపాయలు ఆదాయం సమకూర్చుకోవడానికి ఆయా ప్రైవేటు కంపెనీలు పోటీపడుతున్నాయని పేర్కొన్నారు. సముద్రపు ఇసుకను కూడా ప్రాసెస్ చేసే యూనిట్లు వల్ల ఆయా ప్రాంత ప్రజలు అత్యంత వేడిని అనుభవించి తీవ్రంగా అనారోగ్యాల పాలవుతారన్నారు. రాష్ట్రంలో వనరులను దోచేసి ఆయా ప్రాంత ప్రజలకు కనీసం ఇవ్వవలసిన వాటా కూడా ఇవ్వకుండా కేవలం ఒకటి రెండు కంపెనీలు పట్టుకుపోవడం శోచనీయమన్నారు

పెన్షనర్లు భవిష్యత్ అవసరాలకు దాచుకోవాలి

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం: ప్రభుత్వం పెద్ద మొత్తంలో సామాజిక పెన్షన్లు అందజేస్తున్నదని, భవిష్యత్తు అవసరాల కోసం లబ్ధిదారులు ఖర్చులు పోను ఎంతోకొంత దాచుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం తాడేపల్లిగూడెం సావిత్రి పేటలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,26,513 మందికి రూ.97.58 కోట్లు ప్రభుత్వం సామాజిక పింఛన్ల పంపిణీకి మంజూరు చేసిందన్నారు. గత కొద్ది నెలలుగా జరుగుతున్న రీ వెరిఫికేషన్‌లో భాగంగా ఆరోగ్య పింఛన్లు,దివ్యాంగ పింఛన్లను తొలగించలేదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, డిఆర్డిఏ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, తహసీల్దార్ సునీల్ కుమార్, స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - సీతానగరం: కూటమి ప్రభుత్వం సుపరిపాలనే లక్ష్యంగా సాగుతుందని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. మండలంలోని రఘుదేవపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎస్సీ పేటలో సోమవారం ఎంపిడిఓ ఎం. భారతి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీనిలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి నాయకులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటి వరకూ సుపరిపాలనే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. మండలంలో సీతానగరం, పురుషోత్తపట్నం గట్టు రోడ్డు సుమారు 13కోట్ల రూపాయలతో శరవేగంగా రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. చినకొండేపూడి, రాజ మహేంద్రవరం ప్రధాన రహదారి మంజూరుకు కావాల్సిన 14కోట్ల రూపాయల బిల్లులు గుత్తేదారుడుకి చెల్లించినట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నదని అన్నారు. యూరియా కోసం ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కొరత నిజమే అని కానీ ఇప్పుడు అన్ని సొసైటీలకు రైతులకు అవసరం అయ్యే యూరియా బస్తాలు చేరుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మూర్తి, సర్పంచ్ చంద్రలీల, సొసైటీ చైర్మన్లు మట్టా వెంకటేశ్వరరావు, కవల గంగాధరరావు, టీడీపీ నాయకులు కాండ్రు శ్రీనివాసరావు, కాండ్రు కాశి విశ్వనాథ, చుండ్రు సత్య ప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.